
# పేద ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**కొడంగల్, మార్చి30 ప్రభాతవార్త**

పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని పేద ముస్లీంలకు కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.ఆదివారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంజాన్ పండుగ సందర్భంగా సరుకులను పంపిణీ చేశారు.

సురుకుర మ్ కు కావాల్సిన వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపావాస దీక్షలతో రంజాన్ పండుగను అనందోత్సవాల మద్య జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అద్యక్షులు గొల్లబుగ్గప్ప,మామిళ్ళ మల్లేష్,గొల్ల మోహన్,శివశంకర్,కొనంగి జగ్గప్ప,గొల్ల మల్లేష్,నజీర్ తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# లక్ష్మీనృసింహ్మాస్వామి ఆలయంలో ఉగాది వేడుకలు

**కీసర, మార్చి30, ప్రభాతవార్తః**

శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మాస్వామి ఆలయంలో ఉగాది పండుగను పురస్కరించుకుని ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఘనంగావేడుకలను నిర్వహించారు .స్వామి వారికి పచ్చడి కుండ సమర్పించి భక్తులకు పచ్చడిని పంచి పెట్టారు.

ఈ కార్యక్రమంలో ధర్మకర్త మల్లారపు శ్రీ హరిగౌడ్ లు తదితరులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 30, ప్రభాతవార్తః** ప్రభాతవార్తః తాండూరు బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభ సందర్భంగా ఆదివారం తాండూరు బ్రాహ్మణ సమాజం రెండు సంవత్సరాలకు గాను 2025-27 గా ను నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఉగాది పంచాంగ శ్రవణం శ్రీ పండిత నాగరాజాచార్య, శ్రీ విశ్వనాథ బట్టు ఆధ్వర్యంలో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయం సీతారాంపేట్ లో జరుపుకోవడం జరిగింది. బ్రాహ్మణ సమాజం తాండూరు వారి ఆధ్వర్యంలో మహిళా కార్యవర్గము ఏర్పాటు చేసి మంగిలిగి రమ కుల్కర్ణి అధ్యక్షులుగా, గౌరవ అధ్యక్షులుగా మంగళ డోకె.జమున శుక్రవార్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్ గా, ప్రధాన కార్యదర్శిగా మంజుల సెడం, కోశాధికారిగా జానకి జయరామ్, రత్నబాయి అయ్యాల్‌నుఎన్నుకోవడం జరిగింది.యువజన విభాగం అధ్యక్షునిగా అభిషేక్‌కులకర్ణి ఎ న్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురురాజ్ జోషి అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గోనూర్ రాఘవేందర్,గౌరవ అధ్యక్షులు గురు దీక్షిత్, కరణం మాణిక్ రావు, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, కోశాధికారి ఇతర బ్రాహ్మణ సమాజ సభ్యులు, మహిళలు పిల్లలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తదుపరి ఉగాది పచ్చడి వితరణ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు బ్రాహ్మణ సమాజంఅధ్యక్ష కార్యదర్శులు ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు .

## ముస్లింలకు కలెక్టర్ గౌతమ్ రంజాన్ శుభాకాంక్షలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 30, ప్రభాతవార్త**

రంజాన్ పండుగను సోమవారం జరుపుకుంటున్నందున ముస్లీం సోదరులకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మతసామరస్యంగ ప్రజలు అందరు మెలుగుతూ అందరు కలిసిమెలసి పండుగలను జరుపుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ ముస్లీం సోదరులు రంజాన్ పండుగను ఘనంగ జరుపుకోవాలని ఆయన సూచించారు.

## మహనీయుల జీవిత చరిత్రను యువత తెలుసుకోవాలి

**ఘట్‌కేసర్, మార్చి 30, ప్రభాతవార్త:** బహుజన ధీరుడు సర్వాయి సర్దార్ పాపన్నగౌడ్ నిజమైన వారసుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని పీబీఐ మేడ్చల్‌జి ల్లాకన్వీనర్ఎ ం.అరుణ్‌కు మార్అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 207వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. సర్దార్‌పాపన్నగౌడ్ నిత్యపూలమాళ కార్యక్రమ నిర్వహకులు పల్లె ప్రదీప్‌గౌడ్, బాలనగరం సురేశ్‌గౌడ్‌లు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ నిత్యపూలమాళ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా ప్రతి ఆదివారం సర్దార్‌పాపన్నగౌడ్ విగ్రహానికి నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. పేద, బడుగు, బలహీనవర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప ప్రభావశీలి అంబేద్కర్ అన్ని వారు కొనియాడారు. అంబేద్కర్‌కు కేంద్రప్రభుత్వం భారతరత్న ప్రధానం చేసి 35 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. నిర్వహకులు అరుణ్‌కుమార్ అందరి చేత భారత రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేయించారు. ఒక మంచి పుస్తకం వంద మంది స్నేహితులకు సమానమనిసాయిచరణ్‌సూక్తి చెప్పారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, బందారు రాందాసు, పల్లె సదాశివులుగౌడ్, డి.అభిమన్యగౌడ్, కె.నర్సింగ్‌రావు, టి.రామలింగేశ్వర్, కె.సత్యం, డి.ఆనంద్, వై.వెంకటేశ్వర్లు,జగదీష్, టి.శ్రీరామ్, బి.గణేశ్‌గౌడ్, ఎస్.కృష్ణంరాజు, సి.ఆనంద్, సి.నిఖిల్, ఈ.విష్ణు, సాయిచరణ్, లికిత్ ప్రసాదరావు లు పాల్గొనారు

## ఉగాది సంబరాలు..

**దుద్యాల్, మార్చి30, ప్రభాతవార్త:** ఉగాది పర్వదినాన్ని పరిష్కరించు కొని మండలంలోని ప్రజలు ఉగాది సంబరాల ు ఆదివారం ఉత్సహంగా జరుపుకున్నారు. దుద్యాల్ లో యువకులు, మహిళలు, చిన్నారులు ఆడిన జడ కొప్పు ఆట ప్రత్యేకంగా నిలిచింది. భజన పాటలకు తగిన స్టెప్పులు వేస్తూ గడిపారు. అలాగే మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో చిన్నారులు, యువకులు ఉయ్యాలలు ఊగుతూ గ్రామాల్లో ఉగాది పండుగ ు ఎంతో ఆనందంగా జరుపుకున్నారు.

### గ్రామాల్లో ఘనంగా ఉగాది పండగ సంబరాలు

### రాశి ఫలితాలను చదివి వినిపించిన ఆలయ అర్చకులు

**బషీరాబాద్, మార్చి30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో యువకులు సంఘటితంగా ఉగాది పండుగలో పాల్గొని పచ్చడి పంచుకున్నారు.గ్రామాల్లో ప్రజలు తీపి వంటలుచేసి గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.పంట సాగు కోసం రైతులు తమ పంట పొలాల్లో భూమి చదును చేసుకున్నారు.చిన్న పెద్ద తేడా లేకుండా తమఇంటిముందు చెట్లకు ఉయ్యాలలు వేసి పండగ సంబరాలు జరుపుకున్నారు.సంధ్యాకాలం ఆలయాల్లో పూజారులు రాశి ఫలితాలను చదివి వినిపించారు.

## ఉగాది పచ్చడి పంపిణీ

**.దుద్యాల్, మార్చి30, ప్రభాతవార్త:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని దుద్యాల్ గేట్ దగ్గర చలివేంద్రాన్ని మ్యాకం ప్రభాకర్, కుటుంబ సభ్యులు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మ్యాకం లక్ష్మమ్మ, నారాయణ జ్ఞాపకార్థంగా 10 ఏళ్ల నుండి చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం ఉగాది రోజున చలివేంద్రం ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుందని నిర్వాహకుడు మ్యాకం ప్రభాకర్ అన్నారు.

ఉగాది పర్వదినాన ప్రత్యేకమైన పచ్చడిని ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మ్యాకం శ్రీనివాస్, మ్యాకం వేణు, శాసం వెంకటయ్య, సంజీవ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ, సురేష్, మహేష్, పకీరప్ప, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వావసునామ ఉగాది వేడుకలు

### గామాల్లో జరిగిన ఉగాది పండుగ సందర్భంగ జరిగిన పంచాంగ శ్రవణం

**శామీర్‌పేట, మార్చి 30, ప్రభాతవార్త**

ఉగాదిపండుగతెలుగునూతనసంవత్సరంను పురస్కరి ంచుకుని వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో పంచాంగ శ్రవణం కార్యక్రమం జరిగింది. ఆదివారం శామీర్‌పేట ఉమ్మడిమండలంలోనివివిధగ్రామాల్లో ఉగాది పండుగను ప్రజలు సాంప్రదాయబద్దంగా ఘనంగ జరుపుకున్నారు. ఉగాదిపచ్చడికి ప్రత్యేకత ఉంటుంది. షడ్రుచు లతోతయారుచేసే పచ్చడికి ప్రాధాన్యత ఉంటుంది. ఉగాదిరోజున ప్రతి ఇంట పచ్చడి చేసి పూజలు చేయటం



శామీర్‌పేటలో

ఆ తరువాత అందరు పచ్చడిని త్రాగటం ఆన వాయితీగావస్తుంది. శామీర్‌పేట మండలంలో, మూడు చింతలపల్లిమండలంలో, తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉగాది పండుగను ఘనంగ జరుపుకుని ఆలయాల్లో పూజలు చేశారు. ఆ తరువాత సాయంత్రం ఆలయాల్లో పంచాంగశ్రవణ కార్యక్రమంను బ్రాహ్మణ వేద పండితులు నిర్వహించారు. విశ్వవసు నామసంవత్సం ఉగాది పండుగతో తెలుగు సంవత్సరం ఆరంభమైంది. ఈ తెలుగు నూతన సంవత్సరంలో జరుగబోయే భవిషత్‌కార్యక్రమాలు,పరిపాలన, ఆదాయ, వ్యయసంబంధిత విషయాలనుపంచాంగ శ్రవణ కార్యక్రమంలో వివరించారు.గ్రామా ల్లోప్రజలు ఉగాది పండుగ సందర్భంగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఆయాగ్రామాల్లో జరిగిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వి. సుదర్శన్, మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, శామీర్‌పేట సొసైటీ వైస్ చైర్మన్ ఎం.ఐలయ్యాయాదవ్, చెరువుకట్ట మైసమ్మ ఆలయ చైర్మన్ ఎం. మహేందర్‌యాదవ్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, గ్రామాలపెద్దలు, భక్తులు,గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌లో వేడుకలు**



ముఖ్యమంత్రితో పాటు ఉగాది వేడుకల్లో పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి30:** షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉగాదిపండగశుభాకాంక్షలుతెలియజేశారు.విశ్వా వసునామసంవత్సరంఅందరిజీవితాల్లో సంతోషాలు, వెలుగులు నింపాలని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవ కాశాలు లభించాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించినఉగాదివేడుకలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు అద్దూరి లక్ష్మణ్, శంకరయ్య, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమార్, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలచైర్మన్,షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. దేశంలో ఫుడ్ సెక్యూరిటీ యాక్టును తీసుకొచ్చి పేదల ఆకలి దూరం చేసేందుకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారంచుట్టిందని, ఇప్పుడు పేదలకు సన్న బియ్యం అందించే పథకానికి ఉగాది రోజున శ్రీకారం చుట్టిందని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించినట్లుగా ఎమ్మెల్యే శంకర్ తెలిపారు.

# మాజీ మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు

**నవాబుపేట మార్చి 30,ప్రభాతవార్త :**

మాజీ మంత్రి టి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయర్యాక్షత్రీయ ఆధ్వర్యంలో ఆదివారంఉగాది పర్వదినం సుముహుర్తాన మండలానికి చెందిన 50 మందికి పైగా ఆయా పార్టీలకుచెందిన నాయకులు, కార్యకర్తలు, మండల కమిటీ ఆధ్వర్యంలో బిఎస్‌పి చెవేళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ జామ చంద్రం నాయకత్వంలో బిర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే అధినేత కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమని భావించి పార్టీలో చేరామని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న నాయకత్వం రాజకీయాలు తప్ప మరోఆలోచన లేని దుస్థితిలో ఉన్నదని ఈ నేపథ్యంలో సుపరిపాలన కోరుకుంటున్న అధిక శాతం ప్రజల పక్షాన నిలవాలన్న సంకల్పంతో బిఆర్ఎస్‌ను ఎంచుకుని కొనసాగాలని నిర్ణయించుకుని చేరామని చెప్పారు. ప్రజలందరు కేసీఆర్ పాలనను కోరుకుటున్నారని అన్నారు. ఏలాంటి ఎన్నికలు లేనిఈ సమయంలోఆయాపార్టీల నుండి నాయకులుపార్టీలో చేరడమే నిదర్శణమని అన్నారు.

సీనియర్ నాయకుడు విజయర్యాక్షత్రీయ ఆధ్వర్యంలోపనిచేయడం ఉత్సహాన్ని కలిగిస్తుందని వారు అన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నిర్ణయానికి వచ్చామని చెప్పారు. రానున్నది కేసీఆర్ పాలననేనని అందుకోసం శక్తివంచన లేకుండా పని చేస్తామనిఅన్నారు.బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ అధిక శాతం ప్రసుత్తం ప్రజలు కేసీఆర్ పాలనలను కోరుకుంటున్నారని అన్నారు. ఈనేపథ్యంలోనే



ఈచేరికలు నిదర్శణమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు భరత్‌రెడ్డి, సీనియర్ నాయకుడు విజయ్‌కుమార్, శాంత కుమార్ పాల్గోన్నారు.

## షాబాద్ లో పంచాంగ శ్రవణం

**షాబాద్, మార్చి30, ప్రభాతవార్త:** ఉగాది పర్వది నాన్నిపురస్కరించుకొనిషాబాద్ మండలంలో పంచాంగశ్రవణాన్ని శ్రీనివాస్ పంతులు పటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు తమఇళ్ళను మామిడి తోరణాలతో అలంకరించారు. ఉగాది పచ్చడి, భక్షాలను తయారుచేసి స్నేహితులు, బంధు మిత్రులకు రుచి చూపించారు. పండగ సందర్భంగా పట్టణంతోపాటుపలు గ్రామాలనుంచి ఆడ పడుచులుఇళ్లకు చేరు కున్నారు.

## రంగనాయకస్వామి ఆలయంలో పూజలు



**ఘట్‌కేసర్, మార్చి 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ఎ దులాబాద్‌లోని శ్రీగోదాస మేతమన్నార్ రంగనాయకస్వామి దేవస్థానంలో ఆదివారం ఉగాది సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు తిరువడందం పోరెత్తి వంశీయుల ఆధ్వర్యంలో ఇక్కడ తెలుగు నూతన సంవత్సర ఉగాదికి పూజలు చేయగా భక్తులు వచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయంలో సుప్రభాతం, ఆరాధన, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, శ్రీవిశ్వావసు నామ సంవత్సర పంచాంగ పూజ, పంచాంగ పఠనం నిర్వహించారు. ఆర్చకులు భక్తులకు ఆశ్వీరచనం చేసి తీర్థ ప్రసాదాల వితరణ గావించారు.

# ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో మన్‌కీబాత్ కార్యక్రమం

**ఘట్‌కేసర్, మార్చి 30, ప్రభాతవార్త:** దేశాభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేస్తూ అభివృద్దిలో ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్‌కీబాత్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిదిలోని ఎన్‌ఎఫ్‌సీనగర్‌లోని మామ్స్ ఎంజెల్స్ ప్లేస్కూల్‌లో ఆదివారం బిజెపి బూత్ అధ్యక్షురాలు ఆకుల పద్మ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ 'మన్‌కీబాత్' 120వ ఎపిసోడ్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డితో పాటు నాయకులు ప్రధాని ప్రసంగాన్ని టీవీ ద్వారా వీక్షించారు. టీవీ, రెడియో ద్వారా ప్రధాని ప్రజలతో సంభాషిస్తూ, దేశాభివృద్ధిలో భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రధాని మన్‌కీ బాత్ కార్యక్రమం తీసుకువచ్చారని మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా దేశంలోని సామాన్యులకు, అసామాన్య గాథలను ఇందులో ప్రస్తావిస్తున్నారని, దేశ పౌరులపై లోతైన ప్రభావం చూపించడంలో సందేహం లేదని ప్రధానమంత్రిగా కాకుండా స్నేహితుడిగా సంరక్షకుడిగా, సన్నిహితుడిగా, వివిధ సందర్భాల్లో వివిధ పాత్రల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా మన్‌కీబాత్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పడిగెం వీరేశ ం, కొన్నె మాధవి, కట్ట మధుసూధన్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్‌గౌడ్, చెల్లక శ్రీధర్, లంబ రమేశ్‌యాదవ్, భానుప్రకాష్‌రెడ్డి, పవన్‌సింగ్, హర్షవర్దన్, రామకృష్ణ, అభి, మోదె మధుసూధన్ పాల్గొన్నారు



### అసెంబ్లీలో సిఎం ఉపాధ్యాయులను కించపర్చడం సరికాదు

**మేడ్చల్‌జిల్లాప్రతినిధి, మార్చి30, ప్రభాతవార్త**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యాశాక బడ్జెట్‌పై జరిగిన చర్చలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉపాధ్యాయులను కించపర్చే విధంగ అర్థం పట్టేలా మాట్లాడటం సరికాదని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్నలు పేర్కొన్నారు. బోధన సాగించే విధంగ అకాడమిక్ క్యాలండర్ రూపొందిస్తే ఆ విధంగ పనిచేయటానికిఉపాధ్యాయ లోకమంత సిద్దంగ ఉందని అన్నారు. మిగతా ఉద్యోగులు మాకంటే 30రోజులు ఎక్కువగా పనిచేస్తారని, అందుకు తగ్గట్టుగానే వారికి 30సంపాదిత సెలవులు ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. విద్యాశాఖను కూడ నాన్ వెకేషన్ శాఖగా మార్చి పిల్లలకు ఎలా బోదన చేయాలో నూతన శిక్షణా కార్యక్రమాలకు, ప్రణాళికలను రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పనిదినాలను తెలియజేయవలసిన బాధ్యత సిఎంపై బాధ్యత ఉందని వారు అన్నారు.

### అలియాబాద్ చౌరస్తా వద్ద చలివేంద్రం కేంద్రం ప్రారంభం



**శామీర్‌పేట, మార్చి 30, ప్రభాతవార్త**

అలియాబాద్ చౌరస్తా వద్ద అమృత చలివేంద్రం కేంద్రంను శ్రీరామ ఆటోయూనియన్ వారి ఆధ్వర్యంలోప్రారంభించారు.

ఆదివారం శామీర్‌పేటమండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద శ్రీరామ ఆటో వారి ఆధ్వర్యంలోఅమృత చలివేంద్రం కేంద్రంను ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహం దప్పికతీర్చటానికిచలివేంద్రం కేంద్రంను ప్రారంభించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అలియాబాద్ చౌరస్తా వద్ద నిత్యం వందలాది మంది వివిధగ్రామాలకురాకపోకలు నిర్వ హించటం జరుగుతుంది.బస్టాప్‌లో చలివేంద్రం ఏర్పాటు చేయటం వల్ల=ప్రజలకు దాహం తీర్చటానికి ఉపయోగపడుతుందని పలువురు పేర్కొన్నారు. దీనిలో అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్,మండల కాంగ్రెస్‌నాయకులు జి.వెంకటేశ్, పలువురు నాయకులు, ఆటో యూనియన్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# కొడంగల్ అభివృద్ధిని అడ్డుకుంటున్నది ఎవరు..?

**కొడంగల్, మార్చి30 ప్రభాతవార్త:**

కొడంగల్ నియోజకవర్గ అభివృద్దికి కోట్లాది రూపాయల నిధులు మంజూరీ చేశా మంటున్నారు. షాదీఖానాకు నిధులు మంజూరైనా పనులు ఎందుకు చేపట్టడం లేదని,అసలు కొడంగల్ నియోజకవర్గ అభివృద్దిని అడ్డుకుంటున్నది ఎవరని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అద్యక్షులు ఎస్కే.గుల్షన్ ప్రశ్నించారు.ఆదివారం ఆయన విలేకరులతో మాటా ్లడుతూ అంబేద్కర్ చౌరస్తా విస్తరిస్తామన్నారు.విస్తరణ పనులు ఎందుకు చేపట్టడం లేదన్నారు.విగ్రహం తొలగించి విగ్రహం పెడితే అభివృద్ది చేపట్టినట్లా,చౌరస్తా విస్తరణ పనుల్లో వెనకడుగు అంతర్యం ఏంటన్నారు.హామీలు ఇచ్చేస్తే పోలా..అమలు చేస్తామా ఏంటి అంటూ అధికార పార్టీ తీరు అచ్చంగా ఇలానే ఉందని అన్నారు.ప్రజలకు నోటికొచ్చిన హామీ ఇచ్చేశారని ఆయన ఆరోపించారు.మైనార్టీల అభ్యున్నతే ప్రభుత్వ ధేయం అంటున్న ప్రభుత్వం కొడంగల్‌లో ఎన్నో ఏళ్ళుగా శిధిలావస్థకు చేరుకున్న షాదీఖానా నూతన భవనం కోసం ఎంఐఎం పార్టీ అద్వర్యంలో పోరాటం చేయగా ఇటీవలే నిధులు మంజూరీ చేశామని ప్రొసిడింగ్ విడుదల చేసినా పనులు ఎందుకు చేపట్టడం లేదన్నారు.ఉన్న షాదీఖానా స్థలంలో నిర్మాణం చేపట్టకుండా వేరే దగ్గర చేస్తామని చెప్పడం సరికాదన్నారు.సీఎం సొంత నియోజకవర్గ కేం ద్రం కొడంగల్‌లో అభివృద్ది చేయకుండా నిర్లక్ష్యం వహించడం సరైంది కాదన్నారు.

# శ్రీబసవేశ్వరుని విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



కొడంగల్‌శ్రీబసవేశ్వరుని విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

**కొడంగల్, మార్చి30 ప్రభాతవార్త**

వీరశైవ సమాజం కొడంగల్ నియోజకవర్గం అద్వర్యంలో శ్రీమహాత్మా బసవేశ్వరుని విగ్రహ ఏర్పాట్లకై ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగగా వీరశైవ సమాజం కొడంగల్ నియోజకవర్గ అద్యక్షులు కోపూరు విజయవర్దన్ మాట్లాడుతూ అత్యంత విశిష్టమైన ఉగాది పర్వదినం నాడు భూమి పూజ చేసుకోవడం సంతోషకరమన్నారు.సమాజంలో మనుషులు ఎలా జీవించాలి,స్త్రీ పురుష లింగ బేధాలు,కుల మత బేధాలు లేకుండా అసమానతలను తుడిచి పెడుతూ అందరూ అక్కటే అనే విధంగా ఈ సమాజానికి బసవేశ్వరులు ఎన్నో విషయాలను తన రచనల ద్వారా సూచించారని,అసలు పార్లమెంట్ అంటే ఏ ంటో తెలియని రోజుల్లోనే అనుభవ మంటపం పేరుపై పార్లమెంట్‌ను ఏర్పాటు చేసి యావత్ ప్రపంచానికిచూపించిన వ్యక్తి బసవేశ్వరులని,అలాంటి గొప్ప వ్యక్తి యొక్క విగ్రహ ఏర్పాటు కోసం యావత్ హిందు సమాజం కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని ఇస్తున్ననటువంటి బసవరాజ్ పాటిల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బుక్క విక్రంకుమార్,సూరారం రాకేష్,గడ్డం చంద్రశేఖర్,తారాపురం రవి,గంటి సర్వేష్‌కుమార్, జగదీశ్వర్,మల్లేశం,మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఖురాన్ తెలుగు పుస్తకం అందజేత

**కొడంగల్, మార్చి30 ప్రభాతవార్త**

కొడంగల్ పట్టణంలోని మక్కా మసీదులో ఖురాన్ తెలుగు అనువాద గ్రంధాన్ని అందజేశారు.పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఆదివారం పట్టణం లోని మక్కా మసీదులో కాంగ్రేస్ నాయకులు తార్యానాయక్,కృష్ణంరాజులకు మైనార్టీ నాయకులు ఖురాన్(తెలుగు అనువారం) గ్రంధాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎం.గౌసన్,వాహేద్‌రాజ,అమీర్,అష్మత్,అహ మ్ద్‌ఖాన్,సాబీర్,జియావుద్దిన్,రహమత్‌కాన్,మైవ హూద్ పాల్గొన్నారు.


రెడ్డి సంఘం భవాన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

## మనూర్‌లో రెడ్డి సంఘం భవన నిర్మాణానికి శ్రీకారం

**మనూర్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదివారం రెడ్డి సంఘం భవన నిర్మాణానికి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించిన పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ ప్రజలకు ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నియోజకవ్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి, నాయకులు రాఘవచారి జోషి,మారుతిరెడ్డి, ఆర్ సంగారెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నారాయణరెడ్డి, భూమ్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, సిద్దారెడ్డి, హనుమారెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డవ్వూర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభం

**మనూర్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని డవ్వూర్ గ్రామంలో లొంక ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆదివారం డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేకర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు చంద్రశేఖర్‌రెడ్డికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు, పచ్చడిని అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. చలివేంద్రంలో బాటసారులకు కలిగే ప్రయోజనాలపై చంద్రశేఖర్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో ఓంప్రకాస్, రాజు, అశోక్‌రావు, శివాజీరావు, రాజు, వెంకట్ పాల్గొన్నారు.

## ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా నర్సయ్య

**జహీరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా బి.నర్సయ్యను ఎన్నుకున్నారు.ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో పూర్వ కన్వీనర్ రాంచందర్ భీంవంశీ అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నూతన ఉత్సవ కమిటిని ఏర్పాటు చేసుకున్నారు. కమిటి కన్వీనర్‌గా బి నర్సయ్య (ఉపాధ్యాయులు), కోశాధికారిగా కె బిచ్చయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా మొగులయ్య గౌతమ్, యం అశోక్‌కుమార్‌లు వ్యవహరించారు. జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు కో-కన్వీనర్లను, ప్రచార కమిటి, ఫైనాన్స్ కమిటి, సాంస్కృతిక కమిటి, డీజే కమిటి, డెకోరేషన్ కమిటి, కొనుగోలు కమిటి, ఫ్లెక్సీల కమిటి, క్రమ శిక్షణ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## విశ్వకర్మ యువజన నూతన కార్యవర్గం


నూతన కార్యవర్గ దృశ్యం

**బెజ్జంకి, మార్చి 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలోగల విశ్వకర్మ యువజన సంఘంన నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశ్వకర్మ యువజన సంఘం అధ్యక్షులుగా రేవోజు రమేష్, ఉపాధ్యక్షులు రేవోజు తిరుపతి, కార్యదర్శి నాగరాజు, కోశాధికారిగా తిరుపతి, జాయింట్ సెక్రటరీ రాజశేఖర్, రమణ, నాగరాజులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మ సంఘం అభివృద్ధి ఎల్లప్పుడూ తోడ్పడుతూ, సంఘం సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని సభ్యులు తెలిపారు.

## మండలానికి అగ్రికల్చర్ బిఎస్సీ కళాశాల గురుకుల కళాశాల మంజూరు


ఉత్తర్వులు చూపుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

**బెజ్జంకి, మార్చి 30, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి అగ్రికల్చర్ బిఎస్సీ కళాశాల, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మంజూరైనట్లు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం తెలిపారు.ప్రస్తుతం కోరుట్లలో ఉన్న వ్యవసాయ కళాశాలను బెజ్జంకి మండలానికి మార్చాలని ప్రభుత్వ నిర్ణయంతో ఈనెల 28న ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో కళాశాల, గురుకుల పాఠశాల ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యేకు, మంజూరు చేసిన సిఎం రేవంత్‌రెడ్డికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు రత్నాకర్‌రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్‌రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ పులి సంతోష్‌గౌడ్, నాయకులు బైరి సంతోష్, సంతోష్‌లు పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌లో ఘనంగా కుస్తీ పోటీలు

**సిర్గాపూర్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం కుస్తీపోటీలు రసవత్తరంగా సాగాయి. మండలంలోని ఆయా గ్రామాల మల్లయోధులతో పాటు ఇతర జిల్లాలు, కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి మల్లయోధులు చేరుకుని కుస్తీ పట్టు పట్టుకు తొడకొట్టారు. 100 రూపాయల నుంచి 5వేల రూపాయల వరకు కుస్తీ పోటీలు కొనసాగాయి. కుస్తీ పోటల్లో గెలుపొందిన మల్లయోదులకు మాజీ ఎంపిటిసి సభ్యులు సంజీవరావు, రాజ్‌కుమార్, గ్రామ ప్రముఖులు మారుతి పాటిల్, యువకులు ప్రశాంత్ పాటీ,, కిషోర్ పాటిల్, శివస్వామి, రాజాగౌడ్, నర్సాగౌడ్, ఆంజగౌడ్‌లు బహుమతులు అందచేశారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

**జహీరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** ఉగాది పర్వదినాన్ని ఆదివారం నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో ప్రజలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఆలయాలలో పురోహితులు పంచాంగ శ్రావణం చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి ఆలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం పంచాగాన్ని పట్టణ పురోహితులు వెంకట్‌జోషి ఆధ్వర్యంలో పంచాంగ శ్రావణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు పచ్చడిని అందించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం రాజగోపాల్, కార్యదర్శి నామ రవికిరణ్, కోశాధికారి అల్లాడి కృష్ణ, కార్యవర్గ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

**వికాస తరంగణి ఆధ్వర్యంలో..**

వికాస తరంగణి ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను పట్టణంలోని ఆదర్శ్ నగర్ పార్కులో ఘనంగా జరుపుకున్నారు. వికాస తరంగణి అధ్యక్షులు అల్లాడి వీరేశం గుప్తా, పురోహితులు గిరిష్‌జోషిల ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను నేత్ర పర్వంగా జరుపుకున్నారు. వికారాబాద్‌కు చెందిన అవదాని ములుగు అంజయ్య ఉగాది పండగ, హిందూ సంస్కృతి సాంప్రదాయాలు గురించి వివరించగా భక్తులు ఆసక్తిగా తిలకించారు.


పాండురంగస్వామి ఆలయంలో పంచాగ శ్రవణంచేస్తున్న పురోహితులు

# ఘనంగా ఉగాది వేడుకలు

**కొమురవెల్లి, మార్చి 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అయా గ్రామాల్లో తెలుగు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తీపి, వగరు, చేదు తదితర షడ్రుచల సమ్మేళనం ఉగాది పచ్చడిని సేవించారు. మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే దేవాలయం అవరణలో పూజారి మహంతయ్య పంచాంగాన్ని పఠించారు.కార్యక్రమంలో ఈవో రామాంజనేయులు, ఏఈవో శ్రీనివాస్, సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు, ఒగ్గుపూజారులు, అలయ సిబ్బంది, భక్తులు, వేద పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

**నంగునూర్‌లో...**

తెలుగు నూతన సంవత్సరం ఉగాది వేడుకలు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో పంచాంగ పఠనం చేశారు. నూతన వస్త్రాలను ధరించిన ప్రజలు పిండి వంటలతో సందడి చేశారు. నంగునూరు, గట్లమల్యాల, అక్కెనపల్లి, ఖాత, బద్దిపడగ, నర్మెట్ట, ముండ్రాయి, పాలమాకుల, రాజగోపాల్‌పేట, సిద్దన్నపేట తదితర గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షడ్రుచుల సమ్మేలనంగా ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.


కొమురవెల్లి దేవాలయంలో పంచాగ శ్రవణం గావిస్తున్న దృశ్యం

కార్యక్రమాల్లో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజలు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

చిన్నకోడూరు మండలంలోని అయా గ్రామాల్లో ఆదివారం శ్రీ విశ్వావసు నామ ఉగాది పండుగ ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని చిన్నకోడూరు, చంద్లాపూర్, విఠలాపూర్, మాచాపూర్, మైలారం, ఇబ్రహీంనగర్‌తో పాటు అయాగ్రామాల్లో పంచాయతీల వద్ద పంచాగ శ్రవణం గావించారు. అయా కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండల కేంద్రంలోని చిన్నకోడూరులో గంగపుత్ర సంఘంలో ఫిషరీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్ ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు. పురోహితులు సంతోష్ పంచాంగ శ్రవణాన్ని పఠించారు. కార్యక్రమం లో గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.


కేతకి ఆలయంలో పంచాగ శ్రావణం దృశ్యం

## కేతకి ఆలయంలో పంచాగ శ్రవణం

**ఝరాసంగం, మార్చి 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయంలో ఉగాది పర్వదినం శ్రీవిశ్వావసు నామ సంవత్సరాన్ని పురష్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ శివరుద్రప్ప, అర్చకులు బసయ్యస్వామి, హరికిషన్ జోషి, నాగయ్యస్వామి, సంగయ్యస్వామి, మాజీ ఎంపిపి అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, నాయకులుః శేఖర్ పాటిల్, రుద్రయ్యస్వామి, రాజేంఊదర్ సింగ్ తదితరులు పాల్గొనగా పంచాగ శ్రావణం చేశారు.

**కాల్లకల్ హనుమాన్ దేవాలయంలో...**


హనుమాన్ దేవాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న దృశ్యం

**మనోహరాబాద్, మార్చి 30 ప్రభాతవార్త:** మనోహరాబాద్ మండలం కాళ్లకల్ హనుమాన్ దేవాలయంలో ఉగాంది పండుగను పురస్కరించుకొని ఆదివారం వేద పండితులు కిరణ్ కుమార్‌చే పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు, కాళ్లకల్ తాజా మాజీ సర్పంచి నత్తి మల్లేష్, బీఆర్ఎస్ నాయకులు పరం రవి, ప్రభాకర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, ప్రభాకర్ గుప్త, ఎల్లేష్ యాదవ్, మురళి, పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఉగాది వేడుకలు

**న్యాల్‌కల్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం తెలుగు నూతన సంవత్సరం శ్రీ విశ్వావసునామ సంవత్సరాన్ని భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పండగను పురష్కరించుకుని మండలంలోని రేజింతల్, హద్నూర్ గ్రామాల శివారులోని స్వయంభూ శ్రీ సిద్దివినాయక, శ్రీ వరసిద్ద వినాయక, రాఘవాపూర్ గ్రామ శివారులోని పంచవటి క్షేత్రం, మల్లి శివారులోని శ్రీ నవనాథ్ సిద్దేశ్వర ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరకుని ఆలయాల్లో అర్చకులు వేద మంత్రాలు పఠిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. న్యాల్‌కల్‌లోని రామలింగేశ్వర ఆలయంలో వేద బ్రాహ్మణులు గిరిష్ మహారాజ్, హద్నూర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో వేద బ్రాహ్మణులు పునీత్ దీక్షితులు పంచాగ పఠనం చేశారు. న్యాల్‌కల్ కార్యక్రమంలో న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి నాయకులు సతీష్‌కులకర్ణి, నర్సింహారెడ్డి, సత్యనారాయణ, రాంచదర్, బక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్, ట్రాక్టర్ ఢీ

### ఒకరి పరిస్థితి విషయం

**కొండాపూర్, మార్చి 30 ప్రభాతవార్త:**

వికారాబాద్ నుండి సంగారెడ్డిలో మెరుగైన చికిత్సకు శనివారం వేగంగా వెళుతున్న ఎన్ఎస్ అంబులెన్స్ (టీఎస్ 34 ఎఫ్ 7647) జాతీయ రహదారిపై మల్కాపూర్ చింతల్ సమీపంలో ఉన్న వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ ముందున్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టినట్లు సమాచారం. అంబులెన్స్ డ్రైవర్ అజాగ్రత్తగా వల్ల యాక్సిడెంట్ కావడం జరిగిందని స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. గాయపడ్డ వారిని చికిత్స కొరకు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.


మహ్మద్ తన్వీర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

## జహీరాబాద్‌లో ఇఫ్తార్ విందు

**జహీరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్ ఆధ్వర్యంలో ఆదివారం తన నివాసంలో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందుకు హాజరైన ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఇఫ్తార్ విందును ఆరగించారు. ఇఫ్తార్ విందుకు డిసిఎంఎస్ చైర్మన్ ఎం శివకుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్‌లు మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ జి గుండప్ప, ఆయా పార్టీల నాయకులు విజయ్‌కుమార్, సంజీవరెడ్డి పాండురంగారెడ్డి, ఎంజి రాములు యాదవ్, నరేష్‌గౌడ్,రాములు నేత, అరుణ్ కుమార్,, శ్రీకాంత్ రెడ్డి, మోతిరామ్, లుక్మాన్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సామాగ్రి పంపిణీ

**నారాయణఖేడ్, మార్చి 30 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ఆదివారం లయన్స్ క్లబ్ వ్యవస్థాపక చైర్మన్, శాసన సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి గృహంలో వారి సహోదరులు లయన్స్ పెద్దలు చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా పది మందికి ఆర్థిక అవసరాలు ఉన్న నిరుపేద మైనారిటీ కుటుంబాలకు రంజాన్ పండుగ సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ డిస్టిక్ డైరెక్టర్ పట్లోల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో నిరంతర సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం, ఉచిత కంటి వైద్య శిబిరాలు, విద్య సామాగ్రి పంపిణీ ఇలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప పరిణామమన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఆర్థిక అవసరాలు ఉన్న కుటుంబాలను ఆదుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇదేవిధంగా లయన్స్ క్లబ్ మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్రావు, సభ్యులు వందరినాథ్, చంద్రశేఖర్, రవికుమార్, రాజకుమార్ అబ్రార్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

**హుస్నాబాద్ రూరల్, మార్చి 30,ప్రభాతవార్త :** పట్టణంలోని శివాలయంలో ఆదివారం రోజున ఉగాధి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ త్రేత్ర సిద్దాంత యుగాది తెలుగు క్యాలెండర్‌ను ఆలయ అర్చకులతో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి వారు రచించిన ఈ తెలుగు క్యాలెండర్‌లో భగవద్గీత వచనాలను జోడించి సామాన్యులకుఎ సైతం తెలుగు పండగలు,నెలలు వాటి విషిష్టతను గురించి వివరించే విధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి,మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్,మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,మాజీ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, త్రైత్ర సిద్దాంతం ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు నిరంజన్, శివనారాయణసింగ్, వెంకట్,రాకేష్, సతీష్,చారి,రేవతి,రాణి,స్రవంతి,కల్పన,క్షేత్రజ్ఞ, ఉన్నారు.


తెలుగు క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

# డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఆవులతో కలిసి రైతుల రిలే నిరాహార దీక్ష

**గుమ్మడిదల, మార్చి 30 ప్రభాతవార్త:**

గుమ్మడిదల మండలం నల్లవల్లి ప్యారానగర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా 54వ రోజైన ఆదివారం గుమ్మడిదల మండల కేంద్రంలో జేఏసీ పిలుపు మేరకు రైతు సంఘం అధ్యక్షులు అమ్మగారి సదానందరెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఆవులతో కలిసి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి మాట్లాడుతూ పచ్చని ప్రకృతి ఒడిలో డంపింగ్ యార్డు నిర్మాణం చేపడితే దాని నుండి వచ్చే నష్టం భారీగా ఉంటుందని, భూమి, ప్రకృతి, పశుసంపదను కాపాడు కోవాల్సిన బాధ్యత మనపై ఉందని, డంపింగ్ యార్డుకి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని కోరారు. డంపింగ్ యార్డు ఏర్పాటు కోసం ఇచ్చిన అనుమతులను ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకొనే వరకు ప్రజలు స్వచ్ఛందంగా రిలే నిరాహార దీక్షలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి, పోచగారి మోహన్ రెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి, బుచ్చగారి బాల్ రెడ్డి, రాంరెడ్డి, పోర్చుగారి రవీందర్ రెడ్డి, ముత్యాల రవీందర్ రెడ్డి, రంగారెడ్డి, పుట్ట ఎల్లయ్య, కృష్ణ, శ్రీను, రైతు సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ఆవులతో కలిసి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న రైతులు

**ఉగాది వేడుకలు రిలే నిరాహార దీక్షలోనే..**

**గుమ్మడిదల, మార్చి 30 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామంలో డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా చేస్తున్న రిలే నిరాహారా దీక్ష 54వ రోజుకు చేరింది. ఆదివారం ఉగాది సందర్భంగా ఉగాది వేడుకలను రిలే నిహార దీక్ష లోనే కుటుంబ సమేతంగా నిర్వహించారు. నల్లవల్లి గ్రామంలో హనుమాన్ టెంపుల్ దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణం, భూసు పోషణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భూమ్మాను కాపాడాలని మట్టికి పూజ చేయడం జరిగింది.

అలాగే గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారులు కురుమ పాపయ్య, కురుమ కొమురయ్య, ప్రభు, పోచయ్య ఒగ్గుకథ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లవల్లి గ్రామస్థులు మాట్లాడుతూ డంపింగ్ యార్డును ఎప్పుడైతే ప్రభుత్వం రద్దు చేస్తుందో అప్పుడే మా కుటుంబాలలో ఉగాది సంబరాలు ఉంటాయని అన్నారు. ప్రకృతి ఒడిలో కొన్ని వేల సంవత్సరాల మా పూర్వీకుల నుండి నివాసమున్న మాకు డంపింగ్ యార్డు రావడంతో మా బ్రతుకులు ప్రశ్నార్థకం అయ్యే ప్రమాదం ఉందని, డంపింగ్ యార్డ్‌ను ప్రభుత్వం విరమించే వరకు కలిసి పోరాడతామని అన్నారు.

## రాజారామ్ తండాలో పంచాగ శ్రాణం

**కంగ్టి, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాజారాం తండాలో ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పురోహితులు శ్రీను మహారాజ్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపి పంచాగ శ్రాణవం చేశారు. ముందుగా తండాలోని భవానిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తండా వాసులు అమ్మవారిని దర్శించుకుని పంచాగ శ్రవాణాన్ని వీక్షించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖీరునాయక్, పల్లవి పర్శురామ్, మాజీ ఎంపిటిసి సభ్యులు గంగారాం, మణిరం నాయక్, కారోబార్ మణికం మోదీన్, రాంకిషన్, రాములు, రాజేందర్, శంకర్ పాల్గొన్నారు.

## కంగ్టిలో ఘనంగా ఉగాది సంబరాలు

**కంగ్టి, మార్చి 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ఆదివారం ఉగాది పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. కంగ్టిలోని సుభాష్‌చందర్ కూడలి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షెడ్డులో శ్రీ మాధవానంద సరస్వతి మహారాజ్ సూచనల మేరకు కోటగిరి వినోద్ కుమార్, కొటగిరి గణేస్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఉగాది పచ్చడిని ప్రజలకు పంపిణి చేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయంలో పూర్వ విద్యార్థులు ప్రత్యేక పూజలు

**సదాశివపేట, మార్చి 30, ప్రభాతవార్త:** పట్టణంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సరాన్ని (ఉగాది)ని పురష్కరించుకుని పూర్వ విద్యార్థులు ఆలయ అర్చకులు బసవరాజు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో పూజల అనంతరం స్వామి వారికి షడ్రుచుల పచ్చడిని నైవేద్యంగా సమర్పించి పూర్వ విద్యార్తులకు అందచేశారు. ఆలయ అర్చకులు పంచాగ శ్రావణం చేశారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని పూర్వ విద్యార్థులు,తెలంగాణ మంజీర రైతు సమాఖ్య అధ్యక్షులు పృథ్వీరాజ్‌లు వేడుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు గంట శివయ్య, పృథ్వీరాజ్, శంకర్, రాజు, కృష్ణ, నర్సింగ్‌రావు, చిన్న పటేల్, శ్రీనివాస్‌రెడ్డి, రవి, సంగమేశ్వర్, శ్రీశైలం, నందు, రజనీకాంత్, నాగరాజు, రామకృష్ణ, శంకరప్ప తదితరులు ఉన్నారు.

## నల్లపోచమ్మను దర్శించుకున్న భక్తులు

**మనూర్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామంలో కొలువున్న నల్లపోచమ్మ ఆలయం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు విశ్వవాసనామ సంవత్సర పంచాగ శ్రావణాన్ని పురోహితులు వినిపించారు.

## పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్

**చిన్నకోడూరు, మార్చి 30, ప్రభాతవార్త :** పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని కమర్లపల్లి గ్రామానికి చెందిన బైకెన్ లచ్చవ్వకు మంజూరైన సిఎం సహాయ నిధి చెక్కును ఆదివారం అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాల రాజేష్, సంద బోయిన పర్శరాం, కొమ్ము ప్రశాంత్, ఉడుత ప్రశాంత్, ఉడుత జయంత్, గణేష్,నముండ్ల వినోద్,జక్కుల నాగరాజు, కాల్వ జగన్ పాల్గొన్నారు.

## మిన్‌పూర్‌లో చలి వేంద్రం ఏర్పాటు

**పుల్‌కల్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మిన్‌పూర్‌లో సింగూరు-సంగారెడ్డి ప్రధాన రహదారిపై బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ ప్రారంభించారు. చలివేంద్రంతో బాటసారులకు కలిగే ప్రయోజనాలను ఎస్ఐ వివరించారు.

**శివంపేటలో...**

చౌటకూరు మండల పరిధిలోని శివంపేటలో సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161వ జాతీయ రహదారిపై బస్టాండ్ వద్ద గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ నత్తి పాపయ్య తనయుడు నత్తి సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పట్లోళ్ల రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు కిరణ్‌గౌడ్, కొత్తగడి మల్లికార్జున్‌గౌడ్, ఉప్పరి నాగమల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గంలో ఘనంగా ఉగాది వేడుకలు

**అల్లాదుర్గం, మార్చి 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు మండలంలోని గడిపెద్దాపూర్, ముస్లాపూర్, చిల్వర్, జహరన్‌దిబ్బ, చేవెళ్ల,, మాందాపూర్ వెంకట్‌రావు పేట, రెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం ఉగాది పర్వదినాన్ని భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. అల్లాదుర్గంలో భక్త మార్కండేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, వేద పండితులు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. అల్లాదుర్గంలో శిలాన్ కోట అర్చకులు నారాయణచారి, మార్కండేశ్వర ఆలయంలో పంచాగ శ్రవణం వినిపించారు. ఆయా కార్యక్రమాల్లో మెదక్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కాల రాములు, మార్కండేశ్వర ఆలయ కమిటి అధ్యక్షులు వై వెంకటేశం, పద్మశాలి సంఘం అధ్యక్షులు కాల రాములు, మాజీ సర్పంచ్‌లు కురుమ నర్సింలు, సోని శివరాం రాథోడ్, రంజిత్, వట్టిపల్లి మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎం రాజు, నాయకులు గోండ్ల సాయిలు, చేతయ్య, రాజు, డాక్టర్ యాదగిరి, మిద్దె బేతయ్య, నీళ్ల సాయిలు, వడ్ల నారాయణ పాల్గొన్నారు.


## బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

**నారాయణఖేడ్, మార్చి 30 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా భోజిరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డిలు సంయుక్తంగా ఘనంగా శాలువా కప్పి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


భోజిరెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే సోదరులు

## బ్రిడ్జి కింద ఇరుక్కుపోయిన కంటైనర్

**అల్లాదుర్గం, మార్చి 30, ప్రభాతవార్త:** ప్రభుత్వం కోట్లాడి రూపాయలతో నిర్మించిన 161 జాతీయ రహదారి నిర్మాణాలు అధికారులు, కాంట్రాక్టర్‌లు ఇష్టారీతిగా నిర్మించడంతో వాహనాల చోదకులు అవస్థలకు గురికావాల్సి వస్తోంది. 161 జాతీయ రోడ్డు నిర్మాణం బాగానే ఉన్నా రోడ్డు కింది నిర్మించిన వంతెన ఎత్తును పెంచి నిర్మించకపోవడంతో భారీ వాహనాలు అటుగుండా వెళ్లలేకి, తిరిగి వెనక్కి రాలేక వంతెన ప్రాంతంలో వాహనాలు ఇరుక్కుపోయి వాహనాల చోదకులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. శనివారం రాత్రి ఓ భారీ కంటైనర్ అల్లాదుర్గం చౌరస్తా వద్ద బ్రిడ్జి కింద ఇరుక్కుపోవడంతో వాహనచోదకులతోపాటు అటు వెళ్లే ప్రయాణీకులు అవస్థలకు గురికావాల్సి వచ్చింది. 2017లో 120 కిలో మీటర్ల మేర నిర్మించిన 161వ జాతీయ రహదారి 2021లో పూర్తయిన రోడ్డుకు అల్లాదుర్గం బ్రిడ్జి వద్ద వంతెన ఎత్తు తక్కువగా నిర్మిండంతో నారాయణఖేడ్ వైపు నుంచి హైద్రాబాద్‌కు వెళుతున్న ఓ కంటైనర్ శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో వంతెన కింద ఇరుక్కుపోయింది. కంటైనర్ డ్రైవర్ చాకచక్యంగా వంతెన నుంచి వాహనాన్ని తప్పించి సురక్షితంగా ప్రమాదం చోటు చేసుకోకుండా వాహనాన్ని బయటకు తీయగలిగాడు.గతంలో పలుమార్లు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. తరుచూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని జాతీయ రహదారుల సంబంధిత అధికారులు ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


అల్లాదుర్గం వంతెన కింద ఇరుక్కుపోయిన భారీ కంటైనర్

## కాలనీలో వృధాగా పోతున్న నీరు



**శంషాబాద్. మార్చ్30, ప్రభాతవార్త :** శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఎయిర్ పోర్టు కాలనీ గ్రౌండ్ లో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు ద్వారా ప్రతిరోజు నీరు వృధాగా పోతున్నది. ఒవైపు మండువేసవి కావడంతో మంచినీటికి తీవ్ర కటకట ఏర్పడింది. ఎయిర్పోర్ట్ కాలనీలో మాత్రం ప్రతిరోజు వేలాది లీటర్ల మంచినీరు వృధాగా పోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాటర్ ట్యాంకు పరిసరాలలో ఉన్న చెట్లకు నీరు లేక ఓవైపు చెట్లు ఎండిపోతుంటే మరోవైపు వృధాగా పోతున్న నీటితో గ్రౌండ్ మొత్తం బురదమయంగా మారిపోతున్నది. ఉదయం పూట వచ్చే క్రీడాకారులు. మార్నింగ్ వాకర్స్ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వృధాగా పోతున్న నీటిని కనీసం చెట్లకు మళ్ళించే వారు కూడా లేకపోవడంతో నీరు మొత్తం వృధాగా పోవడంతో పాటు బురదమయంగా మారి రాకపోకలు చేసే వారికి సైతం ఇబ్బందికరంగా మారింది. వాటర్ వర్క్స్ అధికారులు తగిన చర్యలు తీసుకొని నీటి వృధాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నాం

## ఘనంగా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**ఘట్‌కేసర్‌రూరల్, మార్చి30, ప్రభాతవార్త:** పోచారంమున్సిపల్ యంనం పేట్‌లోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలలో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సింగర్ కార్తీక్‌పాటలు పాడినృత్యం చేసి విద్యార్థులను ఉర్రూతలించారు. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు కె. అభిజిత్ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల అన్ని రంగాల్లో అంచెలంచెలుగా ఎదిగిందని అన్నారు. ఎందరో విద్యార్థులను మంచి ఇంజినీర్లుగా, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దిదని అన్నారు. కళాశాల నుండి యూనివర్శిటీ స్థాయికి ఎదిగిందని అన్నారు. తమ యూనివర్శిటీలో విద్యార్థులకు కావాల్సిన అన్ని వసతులు కల్పించామని అన్నారు. విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యసాధన కొరకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల సాధించిన విజయాలను సావనీర్ రూపంలో విడుదల చేశారు. రాత్రి జరిగిన కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు కార్తీక్ పాల్గొని పాటలు పాడి డ్యాన్స్ చేస్తూ విద్యార్థుల్లో కొత్త జోష్ నింపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొ ఛాన్సలర్ పి. నర్సింహ రెడ్డి, కళాశాల డీన్ కార్తీకేయ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై అధికారుల నిర్లక్ష్యం

**ఘట్‌కేసర్, మార్చి30, ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్లాట్ల యాజమానులు ఇబ్బందులు పడుతున్నారని కందకట్ల నారాయణరెడ్డి పలువురు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో భాగంగా ఎల్1 స్థాయి వద్ద ప్రక్రియ పూర్తయిన తర్వాత మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయి సందర్శన చేసి స్థలాలు సక్రమంగానే ఉన్నాయని బఫర్‌జోన్, సీలింగ్ లేదని ఆమోదం తెలిపిన తర్వాతనే ఫీజు జనరేట్ చేయాల్సి ఉందని తెలిపారు. అధికారులు క్షేత్ర సందర్శన చేయకుండానే ఎల్1లో ప్లాట్ల యాజమానులకు సమాచారం ఇచ్చి నిర్ణిత ఫీజు చెల్లించాలని ఫోన్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈమేరకు సీడీఎంఏ, మేడ్చల్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్‌లకు నారాయణరెడ్డి వినతిపత్రాలు అందజేసి ఎల్1 స్టేజీలో ధరఖాస్తు పెండింగ్ అని స్టేటస్ రావడం పట్ల స్పష్టత కోరారు. తాను ఎల్ఆర్ఎస్ కోసం ఎం/జిహెచ్ఎటి/618263/2020 ధరఖాస్తు చేశానని ఎల్1 ప్రక్రియలో అధికారుల పరిశీలన పూర్తి కాకుండానే ఫీజు జనరేట్ చేశారని చెల్లింపు చేస్తే తర్వాత ఏదైనా కారణంతో తిరస్కరణ చేసి 10 శాతం ఫీజును తగ్గించి 90 శాతం తిరిగి ఇస్తామని అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సక్రమంగా సాగేంచేలా ప్రభుత్వం అధికారులకు తగిన ఆదేశాలను ఇవ్వాలని ఆయన కోరారు.

## గౌర్‌బోలి భాషను రాజ్యాంగంలో చేర్చండి

**ఘట్‌కేసర్, మార్చి 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జనాభా పరంగా అత్యధికంగా ఉన్న లంబాడీల మాతృభాష గౌర్‌బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ శాసనసభలో తీర్మాణం చేయడం పట్ల ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్ మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్‌నాయక్ హర్షం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో గౌర్‌బోలి బాషను చేర్చాలని సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిందని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోకి చేర్చి తమ భాషకు న్యాయం చేయాలని ఆయన కోరారు. జీఓ ఎం ఎస్ నెంబర్ 33 ప్రకారం ఎస్‌టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో 700లకు పైగా భాషలు ఉన్నాయని గౌర్‌బోలి బాష ప్రధానంగా ఉందని హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే బాష గౌర్‌బోలి అని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఎస్‌టీలకు గుర్తింపు తేవాలని ప్రతిరంగంలో వారికి అవకాశం కల్పించాలని రూప్‌సింగ్‌నాయక్ కోరారు.


**PUBLIC CAUTION NOTICE**
***Without Prejudice***

This is to bring to the attention of the general public, financial institutions, and all concerned that **Green India Poly Foams Pvt. Ltd.**, a Private Limited Company bearing CIN: U74900TG2012PTC079639 and Registration No.: 79639, Represented by its Directors: Kamal Nayan Agarwal and Yogesh Kumar Sonthalia having its Registered address and Factory located at Survey No. 114, Mogiligidda Village, Shadnagar, Farooqnagar Mandal, Rangareddy District, Telangana is trying to enter into fraudulent deals with innocent and gullible investors while the disputes are pending pertaining to the assets of this entity.

Our clients Kamal Kumar Sonthalia, Kamal Kumar (HUF), M. Kamal Kumar (Prop Firm) Ruchika Agarwal, and Anita Baiwho are creditors of the said companyhave received credible information that the management of Green India Poly Foams Pvt. Ltd. is attempting to enter into fraudulent transactions involving the sale of assets, equity transfers, loan acquisitions, and mortgage arrangements on the aforementioned assets of the Green India Poly Foams Pvt Ltd to defeat the claims of our clients while the substantia claims of our clients are not resolved and the same are subject matter of a dispute.

**CAUTION TO THE PUBLIC**

Any person, company, financial institution, or entity is hereby strictly warned not to deal, enter into any transaction, or engage directly or indirectly with Green India Poly Foams Pvt. Ltd. regarding its assets, equity, or financial matters. Any such transactions entered into will be at their own risk and may be subject to legal consequences and they shall be impleaded and monies and dues be claimed from as such transactions would be liable per lispendis.

Our clients reserve the right to take appropriate legal action against any party involved in such fraudulent and unauthorized dealings.

For further inquiries, please contact the undersigned.

**Issued By:**
**MOHD AZHAR**
**Advocate**
**High Court of Telangana**
**Off:** Prudence Law, 2nd Floor, Rahman Plaza, YWCA Road, Bogulkunta, Abids, Hyderabad, Telangana 500001.
**Phone: 7396893396**


## బైండ్ల కులస్తుల క్యాలెండర్ ఆవిష్కరణ

**యూసుఫ్‌గూడ, మార్చి 30, ప్రభాతవార్త :** బైండ్ల కులస్తులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ముఖ్య నలహాదారులు బైండ్ల నరసింహ అన్నారు. శ్రీ విశ్వనామ సంవత్సర క్యాలెండర్‌నువివిధజిల్లా ప్రతి నిధులతో కలిసి అల్లాపూర్ డివిజన్‌పరిధిలోనిహరిన గర్‌లో ఆవిష్కరించారు. ఈ సంఢ్డి, వికారాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లా కమిటీలను ఏర్పాటు చేయటం జరిగిందని పేర్కొన్నారు. ఎస్సీ బీలో ఎస్ నెంబర్ 10లో ఉన్న బైండ్ల కులస్తులు ఇన్నిరోజులు కుల వృత్తిని మాత్రమే నమ్ముకుని విద్య, ఉద్యోగ, వ్యాపారా, పారిశ్రామిక్లో అత్యంత వెనుకబడి ఉన్నారని యువకులు విద్యార్థిని విదార్థులదృష్టినిచదువుపైకి మళ్లించి వారిని ఆదిశగా ప్రోత్సహించడమే కుల సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బైండ్ల కుల సంఘం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బైండ్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా కార్యదర్శి బైండ్ల యాదగిరి జిల్లాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను కించపరచడం సరికాదు

**కీసర, మార్చి30, ప్రభాతవార్తః** తెలంగాణ అసెంబ్లీలో విద్యాశాఖ బడ్జెట్‌పై జరిగిన చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి ఉపాధ్యాయులను కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్)రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామినేని వెంకటేశ్వర్లు లచ్చుమల్ల వెంకన్న డిమాండ్ చేశారు. ఆదివారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు సంవత్సరంలో కేవలం సగం రోజులే పని చేస్తున్నారని జీతాలు మాత్రం సంవత్సరానికి తీసుకుంటున్నారని అర్ధం వచ్చేలా మాట్లాడటం సరికాదని మేము మిగితా ఉద్యోగులలాగేపనిచేస్తున్నామని కేవలం మనో విజ్ఞాన శాస్త్రం ప్రకారం విద్యార్థులకు సెలవులు ఇస్తారని ఆ సమయంలో కూడా మేము ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అందుబాటులోనే ఉంటున్నామని తెలిపారు. మీరు ఒకవేళ పిల్లలకు ఎలాంటి సెలవులు ఇవ్వకుండా బోధన సాగించే విదంగా పనిచేయడానికి ఉపాధ్యాయ లోకమంతా సిద్దంగా ఉందని వారు తెలిపారు. మిగితా ఉద్యోగులు మాకంటే 30 రోజులు ఎక్కువగా పనిచేస్తారని అందుకు తగ్గటుగానే వారికి 30 సంపాదిత సెలవులు కూడా ప్రభుత్వం ఇస్తున్న విషయం సీఎంకి తెలువని కాదని విద్యాశాఖను కూడా నాన్ వేకేషన్ శాఖగా మార్చి పిల్లలకు ఎలా బోధన చేయాలో నూతన శిక్షణ కార్యక్రమాలకు ప్రణాళికలను రూపొందిచాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులుగా సీఎంకి మా పని దినాలను తెలియపరచవలసిన బాధ్యత మా మీద ఉందని భావిస్తున్నామని అన్నారు. సంవత్సరంలో 52 ఆదివారాలు, 11 రెండో శనివారాలు ప్రభుత్వం ఉద్యోగులకు కల్పించిన 15 సాదారణ సెలవులు, 7 ప్రత్యేక సెలవులు, ఉద్యోగినిలకు 5 ప్రత్యేక సెలవులు దానితో పాటు ప్రభుత్వం ప్రకటించిన పండుగ రోజులు ఉంటాయన్నారు. ఇవి ప్రభుత్వ కార్యాలయాల సెలవులు , 3 స్థానిక సెలవులు ప్రతి ఉద్యోగికి ఉంటాయన్నారు. వీటితో పాటు విద్యార్థుల అలసటను తీర్చడానికి మనోవిజ్ఞాన శాస్త్రం ప్రకారం ఇచ్చిన దసరా పండుగ సెలవులు 14 రోజులు, సంక్రాతి పండుగ సెలవులు 6 రోజులు, ఇక వేసవి సెలవుల విషయానికి వస్తే ఏప్రిల్ 24 నుండి మే 31 వరకు ఉన్న 37 రోజుల్లో 7 సాదారణ సెలవులు, 30 రోజులకు మిగితా ఉద్యోగులకు ప్రభుత్వమే ఒక నెల అదనంగా జీతం ఇస్తుందన్నారు. జూన్ 1 నుండి ప్రభుత్వం తలపెట్టే బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను వెతికి పట్టుకొచ్చుకుంటున్నారని చెప్పారు. ఉపాధ్యాయులకు వేసవి సెలవులలో ఇంకా ఉన్నతంగా బోధించడానికి అవసరమైన నూతన శిక్షణ కార్యక్రమాలలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న భీం భంత్



**శంకర్ పల్లి, మార్చి 30, ప్రభాతవార్త:** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో మహమ్మద్ సమీనిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీంభరత్.

## బాలాంజనేయ స్వామి దేవాలయంలో ఉగాది వేడుకలు

**మెహిదీపట్నం, మార్చి 30, ప్రభాతవార్త :** కార్వాన్ ఉప్పర బస్తిలోని శ్రీ బాలాంజనేయ భక్త సమాజ దేవాలయంలో ఆదివారం ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ పూజారి భాను శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉగాది పచ్చడిని భక్తులకు వితరణ గావించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 6న జరిగే శ్రీరామ నవమి వేడుకల బ్రోచర్ ను విడుదల చేశారు. ఏప్రిల్ ఒకటి నుంచి ఐదవ తేదీ వరకు ప్రతిరోజు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ పూజారి తెలిపారు. శ్రీ రామచంద్ర మూర్తి సీతాదేవిల కళ్యాణ వేడుక వైభవంగా నిర్వహించడం జరుగుతుందని స్థానిక భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణ వేడుకలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు గోపి సాగర్, బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు గణేష్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు రాచకొండ శ్రీకాంత్ సాగర్, వెంకటేష్ సాగర్, కృష్ణ కుమార్, వాసు సాగర్, మురళి, నాని బస్తీ వాసులు పాల్గొన్నారు

## ఉగాది పంచాగ శ్రవణం

**యూసుఫ్‌గూడ, మార్చి 30, ప్రభాతవార్త :** విశ్వవాసు నామ సంవత్సర చైత్రమాస శుద్ధనవమి సందర్భంగా ఉగాది వేడుకలను అంగరంగ వైభవంగా ఆదివారం జరుపుకున్నారు. వి.రామారావునగర్‌లోని శ్రీశ్రీశ్రీ వినాయక శివపార్వతి హనుమాను నాగదేవత నవగ్రహ ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీతో పాటు స్థానిక భక్తులకు పంచాగశ్రవణం వినిపించారు. ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగుల సత్యం, ఎన్ నరసింహా, ఈ.శివయ్య, శుభాష్‌రెడ్డి, యాదగిరి, ఆవుల సంజీవ, రాజాచారి, సత్యనారాయణ, రాము, కిష్టయ్య, రఘుపతి, నరసింగ్‌రావు, సతీష్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భూలక్ష్మీ దేవి బ్రహ్మోత్సవాలు

**కంటోన్మెంట్, మార్చి 30 ప్రభాతవార్త :** కంటోన్మెంట్ టికెట్ బజార్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీభూలక్ష్మమ్మ దేవాలయంలో ఆదివారం శ్రీచక్ర సింహాసనేశ్వరి స్వయంభు శ్రీ శ్రీ భూలక్ష్మి దేవి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్‌నాయక్, నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదామల్లికార్జున్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఆలయ నిర్వాహకులు సోషల్ వర్కర్ జెట్టి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈవేడుకలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు.

## ప్రజలకు అమ్మ వారు ఆశీస్సులు అందించాలి : కార్పొరేటర్

**బేగంపేట మార్చి 30, ప్రభాతవార్త :** నూతన తెలుగు సంవత్సరాది ఉగాది విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలందరికీ సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆశీస్సులు అందించాలని రాంగోపాల్‌పేట కార్పొరేటర్ దంపతులు చీరె సుచిత్ర శ్రీకాంత్‌లు అమ్మవారిని కోరుకున్నారు. ఆదివారం ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో కార్పొరేటర్ దంపతులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఉగాది ప్రజలందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని, అందరినీ ఆయు రారోగ్యాలతో అమ్మ వారు చల్లగా చూడాలని కోరుకున్నారు. కార్పొరేటర్ వెంట బీజేపీ నాయకులు కార్యకర్తలు అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## నవజీవన్‌నగర్ కాలనీ అభివృద్ధికి కృషి : రామ్మోహన్‌రావు

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 30, ప్రభాతవార్త :** నవజీవన్ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని రామ్మోహన్ రావు అన్నారు. ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, ప్రధానకార్యదర్శిగా ఆర్ కె రాజు పటేల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవజీవన్ నగర్ కాలనీ అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారించి, స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్, కృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ విశ్వనాథన్, కోశాధికారి దయానంద్, వైస్ ప్రెసిడెంట్, సురేష్ సింఘానియా, రవీందర్, అడ్వైజర్ సురేందర్ రెడ్డి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**చార్మినార్, మార్చి 30 ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంఘ సేవకులు, రాజేష్ మెడికల్ హాల్ ఎండి కుంట రామకృష్ణ తెలిపారు. రాజేష్ మెడికల్ హాల్ ఫౌండర్ కుంటభీమ్‌రామ్ జ్ఞాపకార్ధం ఆదివారం శాలిబండలోని అక్షయ్ కెబిఆర్ పాలీ క్లినిక్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎండి రామకృష్ణ మాట్లాడుతూ పేద ప్రజలు కోసం పాతబస్తీలోని పలు బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలను నికోవాలని కోరారు పాతబస్తీలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలకు వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరంలో రాజేష్ మెడికల్‌కు చెందిన సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ధర్మగిరిలో ఉగాది నాడు అన్నదానం



**శంషాబాద్, మార్చి 30. ప్రభాతవార్త:** విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సర సందర్భంగా శంషాబాద్ పట్టణంలోని శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయంలో ఆదివారంఅన్నదానం నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించినకాకడహారతి కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. హారతి అనంతరం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షురాలు ధరణి మాత. ట్రస్ట్ బోర్డు సభ్యుడు శివ సాయి దత్తు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శంషాబాద్‌తో పాటు పరిసర గ్రామాలకు చెందిన సాయి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సంవత్సరం మొత్తం స్వామి దయతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆశిస్తున్నట్లు శివ సాయి దత్తు తెలిపారు. శంషాబాద్. మామిడిపల్లి. జల్‌పల్లి. కాటేదాన్. సిఆర్పిఎఫ్ క్వార్టర్స్. శ్రీరామ్నగర్ కాలనీ. శాతం రాయి. గగన్ పహాడ్ తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్న అనంతరం భోజన ప్రసాదాన్ని స్వీకరించారు.

## ఘనంగా ఉగాది పండుగ

**జిల్లేడుచౌదరిగూడ, మార్చి 30, పభాతవార:** జిల్లెడు చౌదరిగూడ మండలంలోనిఅన్నిగ్రామాలలోఉగాది పండుగను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాలలోని మహిళలు ఇళ్లముందు కల్లంపు చల్లి రంగురంగుల ముగ్గులతో అలరించారు. చెద్రుచులతో పచ్చడి చేసి దేవుళ్లకు సమర్పించుకున్నారు. తమ కుటుంబ సభ్యులందరు సుఖసంతోషాలతో ఉండాలని దేవుళ్లను వేడుకున్నారు. సాయంత్రం దేవాలయాల వద్ద విశ్వావసు నామ సంవత్సర పంచాంగ పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, పూజారులు, యువకులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌కు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి30 :** హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఉగాది పండగ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ స్పీకర్ మధుసూదనా చారిలతో పాటు మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి కేటీఆర్‌కు ఉగాది పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వవాసు నామ సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, రాష్ట్ర ప్రజలు ఆయా రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ఆర్థిక పురోగతి సాధించాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆకాంక్షించారు.

## ఇష్టమైన రంగాన్ని ఎంచుకోవాలి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 30 :** యువకులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని వాటిలో అభివృద్ధి చెందాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు సూచించారు. పట్టణంలోని కాలేజీ రోడ్డులో గల హెడీఎఫ్‌సీ బ్యాంకు పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఫొటో ఫ్రేమ్స్ తయారీ షాపును ఉగాది నాడు బక్కని నర్సింహులు ప్రారంభించారు. యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని అన్నారు. ఘనంగా సన్మానించారు. పాల్గీ కుమార్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్, లడ్డు గౌడ్, మహేందర్, టిల్లు, రాయల్ అజయ్, శశాంక్, జయంత్, మనోహర్, షాపు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు



ఘట్‌కేసర్‌మున్సిపల్ ఘణాపూర్‌లోని సీతారామాంజనేయస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న దృశ్యం



పంచాంగ శ్రావణంలో పాల్గోన్న ప్రజలు



ఘనంగా ఉగాది వేడుకలు.

**పూడూరు మండలంలో**

**పూడూరు, మార్చి 30, ప్రభాతవార్త :** పూడూరు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెలుగు ప్రజలకు ఉగాది పండగతో నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలుతమ గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తమ ఇళ్లలో పూజలు చేసి ఉప్పు ,కారం, వగరు, పులుపు, చేదు, తీపితో కూడిన (పానియం)పచ్చడినితయారుచేసిత్రాగారు. ఉదయాన్నేలేచి ఇళ్లను శుభ్ర పరిచిరకరకాల పిండి వంటలతో తయారు చేసిన భోజనాలను ఆరగించారు. సాయంత్రం సమయంలో శ్రీ విశ్వావసునామ సంవత్సరం పంచాంగ శ్రవణాలను ఆయాగ్రామాల్లోని దేవాలయాల్లో వేదపండితులు వినిపించగా ప్రజలు భారీఎత్తున పాల్గొని పంచాంగాన్ని శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నఆయా గ్రామాల మాజీప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్‌లో ఉగాది వేడుకలు**

**ఘట్‌కేసర్‌రూరల్, మార్చి30, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడలోఉగాదివేడుకలుఆదివారంఘనంగాజరిగాయి. ఉగాది వేడుకలో గ్రామంలోని బొండ్రాయికి అభిషేకం చేసి పూజలు చేశారు. అనంతరం శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో గ్రామ పెద్దం సమక్షంలో గ్రామ పూజారి పంచాంగ శ్రావణం చేశారు. ఈసందర్భంగాశ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో గ్రామస్తులు వ్యక్తిగతంగా వారిరాశులవారిగావారి జాతక స్థితిగతులను పూజారి చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ గాంధారీ లక్ష్మీనారాయణ గ్రామస్తులు కాసుల దానయ్య, పి. వెంకటస్వామి, కొంతం శంకర్ రెడ్డి, బి.సత్తిరెడ్డి, జితేందర్ నాయక్, రాధారపు శ్రీశైలం, బిక్కు నాయక్, శ్రీకాంత్‌రెడ్డి, రాజేశ్వం రెడ్డి, గాంధారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**నవాబుపేటలో..**

**నవాబుపేట, మార్చి30, ప్రభాతవార్త:** మండల ప్రజలు ఆదివారం భక్తి శ్రద్ధలతో శ్రీవిశ్వావాసు తెలుగు నూతన సంవత్సర వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. భవిష్యత్తుపై గ్రహాల ప్రభావం వాటితో జరిగే క్రియలు తదితర ఆంశాలతో కూడిన పంచాంగ శ్రావణ కార్యక్రమాన్ని నిర్వహించారు. షడ్రుచులు కలిగిన పచ్చడిని ఆస్వాధించారు. భక్తి శ్రద్ధలతో దేవాలయాల్లో భజన కార్యక్రమాలు నిర్వహించారు. పురోహితులు పంచాంగ శ్రావణాన్ని వినిపించారు. రాశిఫలాలు ఆయా రాశి కలిగిన వారిపై ప్రభాన్ని చూపే ఆంశాలపై పంచాంగ వచనాలు కోనసాగాయి. ప్రతి హిందువు ఇళ్ళ ప్రవేశ ద్వారాలను మామిడి తోరణాలతో, వేప కొమ్మలతో ఆలంకరించారు. ముంగిల్లు ముగ్గులతో కళకలలాడాయి. భక్తులు దేవాలయాలకు చేరుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. నూతన సంవత్సరం అన్ని విధాలుగా దేవుని కటాక్షం ఉండాలని పాడి పంటలు సంవృద్ధిగా పండాలని కోరుకున్నారు. ప్రతి గ్రామంలో పంచాంగ శ్రావణంతో దేవాలయాల వద్ద గ్రామస్తుల సందడి కనిపించింది.

**షాద్‌నగర్‌లో..**

శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సర ఉగాది వేడుకలు కొందుర్గు మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి ఆలయము, పెంద్యాల గుట్టపై గల నర్సింహ్మా స్వామి దేవాలయాల్లో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయం నుండి స్వామి వారి ఉత్సవ విగ్రహానికి గాడిబావి శ్రీప్రభాతాంజనేయస్వామి దేవాలయం వరకు ఊరేగింపునిర్వహించారు. రాత్రి7గంటలకు మళ్లీ దేవాలయానికి చేరుకున్నారు. ఆలయంలో పూజారి రాజేశ్వర స్వామి పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చేవెళ్ల కృష్ణయ్య, మాజీవైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజీ సర్పంచ్ కావలి ఆదిలక్ష్మీ యాదయ్య, వివిధ పార్టీల నాయకులు కె.లక్ష్మయ్య గౌడ్, సత్యనారాయణ, దశరథ్, కె.రాములు గౌడ్, జి.బి.కృష్ణయ్య, బోయ శంకర్, సీలం లింగంతో పాటు ఆలయ కమిటీ సభ్యుడు సీలం వేణు గోపాల్, బొజ్జిగారి అశోక్, జెగ్గమొల్ల బాల్‌రాజ్, టి.మాధవరెడ్డి, న్యాయవాది బసప్ప, గ్రామస్థులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్‌లో..**

**ఘట్‌కేసర్, మార్చి30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం ఉగాది వేడుకలు ఘనంగాజరిగాయి. ప్రజలుతెలుగు నూతన సంవత్సరాన్ని సాంప్రదాయ బద్దంగా జరుపుకున్నారు. ఉగాది సందర్భంగా దేవాలయాలను మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. ఆలయాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేయగా అర్చకులు పంచాంగ శ్రవణం నిర్వహించి శ్రీవిశ్వావసు నామసంవత్సరం ద్వాదశ రాశి ఫలాలను వివరించారు. భక్తులకు షడ్రుచులతో మిలితం చేసిన ఉగాది పచ్చడిని తయారు చేసి పంచిపెట్టారు. ప్రజలు తమ ఇళ్లను, వ్యాపారులు దుకాణాలను మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. ఘట్‌కేసర్, శివారెడ్డిగూడ, కొండాపూర్, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, ఘణాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, బొక్కోనిగూడ, చందుపట్లగూడ, అవుషాపూర్, అంకుశాపూర్, మాదారం తదితర కాలనీల్లో ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. ఉగాది ప్రత్యేకతైన తీపి బక్షాలను మహిళలు తయారు చేసి అందరికి అందజేశారు. ఘణాపూర్‌లోని శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో వ్యవస్థాపక చైర్మన్-మాజీ సర్పంచ్ వేముల మమత మహేశ్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేసి పంచాంగ శ్రవణంలో పాల్గొనగా అర్చకులు రాజేశ్వర్‌శర్మ ద్వాదశరాశిఫలాలను చదివి వినిపించారు. మాజీ సర్పంచులు నానావత్ రూప్‌సింగ్‌నాయక్, వేముల సంజీవగౌడ్, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, బోనకూర్తి అర్జున్, వేముల పరమేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు, నాయకులు పాల్గొన్నారు. ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సొసైటీ డైరక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సోషల్‌మీడియా ద్వారా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. అర్చకుల వద్ద పలువురు నూతన సంవత్సర పంచాంగాలను కొనుగోలు చేశారు. ఉగాది సందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంలో పండగ సామాగ్రి కొనుగోళ్లతో దుకాణాల్లో రద్దీ నెలకొంది. మట్టి కుండలు, పూలు, పండ్లు, మామిడికాయలు, బెల్లం, కొబ్బరికాయలు తదితర పూజా వస్తువుల విక్రయాలు జరిగాయి.



ఉగాది సందర్భంగా ఊరేగింపు తీస్తున్న దృశ్యం

